అమృత్ తెలంగాణ
తెలుగు దిన పత్రిక

## సీఎం రేవంత్ కు మాజీ ఎంపీ వినోద్ బహిరంగ లేఖ..

హైదరాబాద్:అమృత్ తెలంగాణ: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నేత వినోద్ కుమార్ బహిరంగ లేఖ రాశారు. మేడిగడ్డ బ్యారేజీకి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆ లేఖలో కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇకనైనా విమర్శలు మానుకొని, పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. నీళ్లు లేక వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మేడిగడ్డతో సంబంధం లేకుండా ప్రాణహిత నుంచి నీటిని ఎత్తిపోసి పంటలకు నీరు అందించాలన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టుకు యాసంగి పంటకు నీళ్లివ్వలేమని గత డిసెంబర్‌లో అధికారులతో ప్రకటన చేయించారని, ఇది ప్రభుత్వ వైఫల్యమేనని వినోద్ కుమార్ అన్నారు. ఇప్పుడేమో రైతు సమితి చైర్మన్ కోదండరెడ్డి పంటలు వేయవద్దని రైతులకు సూచించడం విడ్డూరంగా ఉందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని నీటి సరఫరా వ్యవస్థపై అధికార పార్టీ నాయకులకు అవగాహన లేదని, అందుకే కాళేశ్వరం ప్రాజెక్టు లేకపోయినా పంట దిగుబడి సాధించామని చెబుతున్నారని విమర్శించారు.

## భగవద్గీతపై ప్రమాణం చేసిన ఎఫ్‌బీఐ కొత్త డైరెక్టర్ కాశ్ పటేల్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అమెరికా దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ కొత్త డైరెక్టర్‌గా భారత సంతతి వ్యక్తి కాశ్ పటేల్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా భగవద్గీత సాక్షిగా ఆయన ప్రమాణం చేయడం విశేషం. యూఎస్ అధ్యక్ష భవనం వైట్‌హౌస్‌లో జరిగిన కార్యక్రమంలో అటార్నీ జనరల్ పామ్ బోండీ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి కాశ్ పటేల్ ప్రేయసి అలెక్సిస్ విల్‌కిన్స్, ఇతర కుటుంబ సభ్యులు హాజరయ్యారు. గర్ల్‌ఫ్రెండ్ భగవద్గీతను పట్టుకోగా.. దానిపై చేయి ఉంచి ఆయన ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమం పూర్తయిన అనంతరం కాశ్ పటేల్ విలేకరులతో మాట్లాడారు. ఇకపై ఎఫ్‌బీఐ లోపల, వెలుపల జవాబుదారీతనం ఉంటుందన్నారు. మరోవైపు బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. సంస్థ ప్రధాన కార్యాలయంలోని వెయ్యి మంది ఉద్యోగులను దేశవ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఉన్న ఫీల్డ్ ఆఫీసులకు బదిలీ చేయనున్నట్లు ప్రకటించారు.

సంపుటి: 01 సంచిక : 151. ఎడిటర్: సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.23.02.2025 పేజీలు:4, వెల:రూ.1.00

# మంత్రి ఉత్తమ్‌తో రేవంత్ సమీక్ష




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎస్ఎల్‌బీసీ ప్రమాద ఘటన, ప్రస్తుత పరిస్థితిపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమీక్షించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సాగునీటిపారుదల శాఖ సలహాదారు ఆధిత్యనాథ్‌దాస్, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఇందులో పాల్గొన్నారు. ముఖ్యమంత్రికి ప్రమాదం జరిగిన తీరు, కార్మికుల పరిస్థితిపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణ ఇచ్చారు. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు సహాయక చర్యల్లో మరింత వేగం పెంచాలని సీఎం అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ వారి పరిస్థితిపై సైతం సీఎం ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను కల్పించాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్ఆర్డీఎఫ్ బందాలు ప్రమాద స్థలికి చేరుకోనున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సీఎంకు వివరించారు. సహాయక చర్యలు చేపట్టే విషయంలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు.

సీఎంకు ప్రధాని ఫోన్

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ సీఎం రేవంత్‌కు కాల్ చేశారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను మోడీకి సీఎం వివరించారు. సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారనీ, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని సీఎం తెలియజేశారు. సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కష్ణారావు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. సహాయక చర్యల కోసం వెంటనే ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని పంపిస్తామని సీఎంకు ప్రధాని మోడీ చెప్పారు. పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.

కాంక్రీట్ స్లిప్ అవడమే ప్రమాదానికి కారణం

శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14 కిలోమీటర్ ఇన్లెట్ వద్ద (దోమలపెంట దగ్గర) సీపేజీని పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్లే ప్రమాదం జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టన్నెల్ వద్ద పైకప్పు కూలి పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి అధికారులను అప్రమత్తం చేసినట్టు తెలిపారు.

సొరంగ ప్రమాద ఘటనపై విచారించాలి బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట ప్రాంతంలోని శ్రీశైలం ఎస్ఎల్‌బీసీ సొరంగ పనుల్లో భాగంగా బోరింగ్ మిషన్ పనులు మొదలు పెట్టగానే ప్రకంపనలు వచ్చి టన్నెల్ పైభాగం కుప్పకూలిపోయి ఎనిమిది మంది అందులో చిక్కుకున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. ఈ సొరంగ ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా నీరు లీకేజీ అవుతున్నా అప్రమత్తంగా ఉండాల్సిన ప్రభుత్వం టన్నెల్ పనుల్లో ఎలాంటి రక్షణ చర్యలు లేకుండానే పనులు చేపట్టిందని విమర్శించారు. ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సొరంగ ప్రమాదంలో చిక్కుకు పోయిన బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాతోపాటు వారిని అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారందరినీ సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే : కేటీఆర్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సుంకిశాలలో రిటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై కమీషన్ల వేటలో పర్యవేక్షణను గాలికొదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడి పోవడం వల్లే ఇలాంటి వరుస సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. పైకప్పు కూలిన ఈ ఘటనలో లోపల ఎవరైనా చిక్కుకుని ఉంటే వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడకుండా నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు తమ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న ఈ వరుస వైఫల్యాలపై ఇప్పుడేమంటారు..? అని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో కాంట్రాక్టర్‌ను కాపాడేందుకు వాస్తవాలు దాచిపెట్టిన ప్రభుత్వం, కనీసం ఎస్ఎల్‌బీసీ సంఘటన పైనైనా పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడాలి: రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండానే టన్నెల్ పనులు ప్రారంభించారని ఒక ప్రకటనలో ఆయన విమర్శించారు. ఇప్పుడు ప్రమాదం జరిగిన తర్వాత రిస్క్ సిబ్బందిని ఉత్తరాఖండ్ నుంచి పిలవాలని ఆదేశించడం మన లోపాన్ని ఎత్తిచూపుతున్నదని తెలిపారు. నూతన టెక్నాలజీ వచ్చినప్పటికీ దానికి అందుబాటులో పెట్టుకోకపోవడం, ప్రకృతిపై భారం వేసి పని చేయడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాద నివారణకు ముందుగానే పైకప్పులు కూలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాధ్యులైన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. కూలిన ప్రాంతం నుంచి పైపుల ద్వారాగాలిని పంపించి వారిని బతికించే ప్రయత్నం చేయాలని కోరారు. కూలిన మట్టిపెళ్లలను వెంటనే తొలగించి వారి ప్రాణాలను కాపాడాలనీ, అందుకు సత్వర చర్యలు సాంకేతికంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. టన్నెల్ పూర్తి అయ్యేవరకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సీఐటీయూ దిగ్భ్రాంతి

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్ఎల్‌బీసీ) టన్నెల్‌లో ప్రమాదంపై సీఐటీయూ రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 8 మంది టన్నెల్‌లో చిక్కుకుపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. అందులో చిక్కుకున్న నలుగురు కార్మికులను, నలుగురు ఇంజినీర్లను సురక్షితంగా బయటకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో చిక్కుకున్న వారిలో యూపీ, జార?ండ్, కాశ్మీర్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన వారున్నారని తెఇపారు. పదిరోజుల కింద అమర్చిన సెగ్మెంట్ రింగ్‌లు ఒక్కసారిగా ఊడిపోయి నట్టు తమకు సమాచారం ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

# రాష్ట్ర అప్పులపై సీఎం చెప్పినవన్నీ అబద్ధాలే




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్ర అప్పులపై సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విడుదల చేసిన నివేదికే అందుకు నిదర్శనమని తెలిపారు. వాస్తవాలు తెలిపిన భట్టి పదవి ఉంటుందో, ఊడుతుందో అని అనుమానం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తల్లిలాంటి రాష్ట్రాన్ని క్యాన్సర్ వ్యాధితో పోల్చిన దుర్మార్గుడు సీఎం రేవంత్ రెడ్డి అనీ, కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నిస్తే తన పదవి పోతుందనే భయంలో ఉన్నారని తెలిపారు. మోడీ తలకిందులుగా తపస్సు చేసినా, రాహుల్ గాంధీ వంద జోడో యాత్రలు చేసినా మాజీ సీఎం కేసీఆర్ తీరుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సాధికారికంగా విడుదల చేసిన నివేదిక గత 15 నెలలుగా సీఎం, మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కొట్టిపారేసిందన్నారు. ఈ నివేదికతో కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందని నివేదికను వెబ్‌సైట్ నుంచి తొలగించారని ఆరోపించారు. తలసరి ఆదాయంలో 2014లో రాష్ట్రం భారతదేశంలో 10వ స్థానంలో ఉంటే, 2023 నాటికి మొదటి స్థానానికి చేరిందని తెలిపారు. 2014-15లో దేశ తలసరి ఆదాయం సగటు రూ.86,000 ఉంటే తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,000 ఉండేదన్నారు. ఈ నివేదిక ప్రకారం భారతదేశం మొత్తం సగటు కంటే రెండు రెట్లు ఎక్కువగా తెలంగాణ తలసరి ఆదాయం సగటు ఉందని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో సంపద ఎలా పెరిగింది ?ఎలా అభివృద్ధిలో పురోగమించింది? ఎలా దేశానికి ఆదర్శంగా మారిందో ఈ నివేదిక స్పష్టం చేసిందని తెలిపారు. 2013-14లో భారతదేశ జీడీపీలోతెలంగాణవాటా 4 శాతంగా ఉంటే, కేసీఆర్ ముఖ్యమంత్రిగా దిగిపోయే సమయానికి అదిపెరిగి 5.1శాతంగా ఉందని చెప్పారు. ఆర్బీఐ నివేదిక ప్రకారం బీఆర్ఎస్ పాలించిన పదేండ్లలో స్టేట్ ఓన్డ్ ట్యాక్స్ రెవెన్యూలో భారతదేశంలోనే 88 శాతం సొంత ఆదాయ వనరులతో కేంద్రం మీద ఆధారపడకుండా తెలంగాణ అగ్ర భాగాన నిలబడిందన్నారు. 2014లో జీఎస్డీపీలో రూ.5 లక్షల కోట్లు కాగా, పదేండ్ల తర్వాత రూ.15 లక్షల కోట్లని చెప్పారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ తదితర సాగునీటి, సంక్షేమ పథకాలతో సంపద పెరిగిందని తెలిపారు. 2014లో 34 లక్షల ఎకరాల్లో 68 లక్షల టన్నుల వరి దిగుబడి ఉండగా, పదేండ్ల తర్వాత కోటి 18 లక్షల ఎకరాల్లో రెండు కోట్లా 60 లక్షల టన్నుల వరి దిగుబడి వచ్చిందని చెప్పారు. రాష్ట్ర ఆవిర్భావం నాటికి ఐటీ ఎగుమ తులు రూ.57 వేల కోట్లు ఉంటే, 2023 నాటికి రూ.2 లక్షలా 41 వేల కోట్లకు, ఉద్యోగులు 3,23,000 నుంచి 10 లక్షలకు పెరిగారని తెలిపారు. 2014లో పర్ క్యాపిటా ఎనర్జీ వినియోగం 1,356 యూనిట్లు ఉంటే, 2023 నాటికి 2,349 యూనిట్లకు పెరిగిందన్నారు. దేశ జనా భాలో 2.8 శాతంగా ఉన్న తెలంగాణ 5.1 శాతం సంపదను దేశానికి అందిస్తుందంటే అది కేసీఆర్ ప్రభుత్వం చేసిన అద్భుతమైన పనితీరుకు నిదర్శనమని కేటీఆర్ తెలిపారు.

వడ్డీలు ఎవరి ఖాతాల్లోకి వెళుతున్నాయి?

2014లో తెలంగాణ ఆదాయంలో వడ్డీల శాతం 21.64 శాతం ఉంటే 2023 నాటికి 17.19 శాతానికి తగ్గించినట్టు కేటీఆర్ తెలిపారు. గత 10 నెలల కాలంలో వడ్డీల కోసం కాంగ్రెస్ సర్కారు రూ.26 వేలా 56 కోట్లను కట్టిందనీ, ఉన్నదాని కంటే ఎక్కువ చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి ఆ వడ్డీలు ఎవరి ఖాతాల్లోకి వెళుతున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి పాలనపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని సవాల్ చేశారు. హామీలు అమలు చేసిన దగ్గరే ఓట్లడగాలని డిమాండ్ చేశారు.

మోడీ ఆరోపించినా చర్యలెందుకు లేవు?

సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని పీఎం మోడీ ఆరోపించినా కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. అమత్ స్కాం తదితర స్కాంలపై కేంద్రానికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజరు సీఎం రేవంత్ రెడ్డికి రక్షణ కవచంగా నిలిచారని విమర్శించారు.

లక్ష రేషన్ కార్డులను తొలగించిన కాంగ్రెస్

బీఆర్ఎస్ హయాంలో 90 లక్షల రేషన్ కార్డులుంటే కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చాక లక్ష రేషన్ కార్డులను తొలగించిందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా లాంటి దిక్కుమాలిన విధానాలతో రూ.లక్షా 40 వేల కోట్ల అప్పు చేసి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో రూ.18 వేల కోట్లు వస్తాయని అంచనా ఉంటే రూ.5 వేల కోట్లు కూడా రాలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఆదాయం పెరుగుతుంటే రాష్ట్ర ఆదాయం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

# బర్డ్ ఫ్లూ కలకలం..ఏకంగా 7 వేల కోళ్లు మృతి



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బర్డ్ ఫ్లూ తెలుగు రాష్ట్రాల ప్రజలను భయపెడుతోంది. నిత్యం కలకలలాడే చికెన్ షాపులు నేడే వెలవెలబోతున్నాయి. బర్డ్ ఫ్లూ కారణంగా జనం చికెన్ తినేందుకు జంకుతున్నారు. ఊహించిన పరిణామంతో చికెన్ సెంటర్ల నిర్వహాకులు, పౌల్ట్రీ రైతులు కన్నీళ్లు పెడుతున్నారు. ఈ క్రమంలోనే నల్లగొండ జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం రేపుతోంది. కేతేపల్లి మండల పరిధిలోని చెరుకుపల్లి గ్రామ శివారు ప్రాంతంలో ఉన్న కోళ్ల ఫాంలో ఏకంగా 7 వేల కోళ్లు మృతి చెందాయి. అయితే, చేసేదేమి లేక సదరు రైతు మరణించిన కోళ్లను జేసీబీ సాయంతో పెద్ద గోయ్యి తవ్వి అందులో పూడ్చి పెట్టాడు. మొత్తం కోళ్ల ఫాంలో 13 వేల కోళ్లకు వేయగా అందులో 7 వేల కోళ్లు మృతి చెందినట్లుగా బాధిత రైతుల ఆవేదన వ్యక్తం చేశాడు. సుమారు రూ.4 లక్షలకు పైగానే నష్టం వాటిల్లిందని.. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని పౌల్ట్రీ యజమాని వేడుకుంటున్నాడు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున కోళ్లు మృత్యువాత పడుతుండడంతో తెలంగాణ సర్కారు అలర్ట్ అయ్యింది. ఈ నేపథ్యంలోనే ఫుడ్ సేఫ్టీ అధికారులు వరుసగా దాడులు నిర్వహిస్తున్నారు. నాణ్యతగా లేని చికెన్ విక్రయిస్తున్న వ్యాపారులపై కొరడాను ఝుళిపిస్తోంది. ఎన్నిసార్లు హెచ్చరించినా వ్యాపారుల ధోరణి మారకపోవడంతో అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. కుళ్లిన చికెన్ అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగల్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి రాష్ట్ర సర్కారు గ్రీన్‌సిగల్ ఇచ్చింది. మొత్తం 14,236 పోస్టులకు ఆమోదం తెలిపింది. దానికి సంబంధించిన ఫైలుపైనా ఇప్పటికే మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) సంతకం చేసినట్టు తెలిసింది. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో కొలువుల భర్తీ ప్రక్రియను ఆపినట్టు తెలిపింది. ఎమ్మెల్సీ ఎన్నికలు అయిపోగానే అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ వెలువడనున్నది. మొత్తం 6399 అంగన్‌వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీ జరుగనున్నది. జిల్లాల వారీగా ఆయా కలెక్టర్లు నోటిఫికేషన్లను జారీ చేయనున్నారు. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఖాళీల భర్తీ ప్రక్రియతో అంగన్వాడీ కేంద్రాలు మరింత బలోపేతం కానున్నాయి.




# ఉద్యోగుల్లో అశాంతి




హైదరాబాద్ : అమృత్ తెలం గాణ : రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో వారిలో తీవ్ర అశాంతి, అసహనం ఉందని టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఉద్యోగులు కోరి తెచ్చుకున్న ప్రభుత్వంలో కూడా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు, నాలుగు డీఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. వచ్చేనెల 12న హైదరాబాద్‌లో ఉద్యోగ జేఏసీ విస్తృ తస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేదంటే కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. శనివారం హైదరాబా ద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల్లో అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతున్నదని చెప్పారు. ఉద్యోగులు ప్రభుత్వాన్ని అర్థం చేసుకున్నారనీ, ప్రభుత్వం మాత్రం ఉద్యోగులను అర్థం చేసుకోవడం లేదన్నారు. పెండింగ్ బిల్లులు సుమారు రూ.ఎనిమిది వేల కోట్లు, సీపీఎస్ ఉద్యోగులకు రూ.2,200 కోట్లు పెండింగ్‌లో ఉన్నా యని వివరించారు. పిల్లల పెండ్లి, ఆస్పత్రి ఖర్చులు, కుటుంబ అవసరాలు వంటి వాటి కోసం ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందిన వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ గడువు ముగిసి 19 నెలలైందన్నారు. ప్రభుత్వం ఎప్పుడు చెప్తే అప్పుడు నివేదికను ఇస్తామంటూ పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్ అన్నారని గుర్తు చేశారు. నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వెంటనే రెండు డీఏలను విడుదల చేయాలనీ, మిగిలిన రెండు డీఏలను పీఆర్సీలో కలపాలని సూచించారు. ఏ రాష్ట్రంలోనూ నాలుగు డీఏలు పెండింగ్‌లో లేవని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా మంజూరు చేయడం లేదన్నారు. ఉద్యోగుల వాటా రూ.500 ఇస్తామన్నా ప్రభుత్వం ఇంకా ఆరోగ్య కార్డులపై తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించారనీ, డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉన్నారనీ, ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు కూడా అందులో ఉన్నారని గుర్తు చేశారు. ఆర్థికేతర సమస్యలను కూడా పరిష్కరించడం లేదని అన్నారు. ఉద్యోగుల పదోన్నతుల కోసం డీపీసీలు కూడా ఏర్పాటు చేయడం లేదన్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను వెంటనే నియమించాలని కోరారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పడినా కొత్త ఉద్యోగులను మంజూరు చేయలేదని వివరించారు. ఉన్న వారినే సర్దుబాటు చేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. ఏటా ఉద్యోగుల సాధారణ బదిలీలను చేపట్టాలని సూచించారు. 317 జీవో బాధిత ఉద్యోగులకు న్యాయం చేయాలని చెప్పారు. ఉద్యోగ విరమణ పొందిన అధికారుల సర్వీసును పొడిగించొద్దని కోరారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ సర్కార్కు బుద్ధి చెప్పాలి

## భైంసా లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,



బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేస్తున్న బిజెపి ఎమ్మెల్యేలు

నిర్మల్ జిల్లా భైంసా నిర్మల్ ఫిబ్రవరి 22 అమృత్ తెలంగాణ శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. శనివారం భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాతున్నాయని, పనులు పేపర్ కి పరిమితమవు తున్నాయన్నారు. హామీల నెరవేర్చకపోవడం వల్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భయపడి కాంగ్రెస్ పార్టీ కొన్ని స్థానాల్లో పోటీకి దూరంగా ఉందన్నారు. రుణమాఫీ పేరిట గద్దెనెక్కిన సర్కార్ రైతులకు రుణమాఫీ చేయకుండా అన్యాయం చేసిందన్నారు. అప్పటి ఇప్పటి ప్రభుత్వాల హాయంలో గ్రామపంచాయతీలకు నిధులు ఇచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వ డబ్బులతో రాష్ట్ర మంత్రులు పెత్తనం చేస్తున్నారన్నారు. ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ కు అధికారమిచ్చిన పరిపాలన వ్యవహారంలో, దోపిడీలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. తెలంగాణ ఉద్యమకారుల, సకల జనుల మార్పు బిజెపితోనే సాధ్యమన్నారు. రాజ్యాంగం మేధావులను, ఉపాధ్యాయులను, పట్టభద్రులను ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు శాసనమండలి ఏర్పాటుచేసి సరియైన గౌరవం ఇచ్చిందన్నారు. ప్రశ్నించే గొంతుక కు ఓటు వేయాలని సూచించారు. ఉపాధ్యాయులకు పిఆర్సి అమలు చేయడం లేదని, ఇప్పటివరకు ఐదు డిఏలు అందలేదని, 370 జీవో ద్వారా ఇష్టం వచ్చినట్లు ఉద్యోగులను ఇబ్బంది పెట్టడం జరిగిందన్నారు. 20 వేల దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయంటే ప్రభుత్వాల నిర్లక్ష్యం అద్దం పడుతుందన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు సంవత్సరాలుగా ఇవ్వకుండా కాలయాపన చేస్తుందన్నారు. ఎన్నికల్లో బిజెపి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కొమురయ్యకు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలన్నారు. బీజే ఎల్. పి నేత మహేశ్వర్ రెడ్డి, ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, ఎం. పి. గోడెం నగేష్



భైంసా ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశానికి హాజరైన ఉపాధ్యాయులు పట్టభద్రులు

కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి పై మండి పడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే భైంసా మున్సిపాలిటీ బిజెపి కైవసం పట్టభద్రుల ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి గెలిస్తే భైంసా మున్సిపాలిటీని ఖ చ్చితంగా కైవసం చేసుకుంటామని, ఎమ్మెల్యే పవా ర్ రామారావు పటేల్ అన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాలు, ఒక ఎం. పి. స్థానం, ఒక ఎమ్మెల్యే స్థానం తో నాలుగు ఓట్లు మన సొంతం అవుతాయని ఇక ఎన్నికల్లో గెలుపు ఖాయం అవుతుందన్నారు..కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు రితిష్ రాథోడ్ తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫుడ్ బ్యాంక్ నాల్గవ వార్శికోత్సవం

## నిరుపేదలకు అనాథలకు..... అన్నదానం చేసిన అమ్మానాన్న ఫౌండేషన్ చైర్మన్. ఆంజనేయులు





నందిపేట్ మండలంలోని అభాగ్యులు నిరుపేదలకు అన్నదానం చేస్తున్న అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ ఆంజనేయులు

నిర్మల్ జిల్లా భైంసా ఫిబ్రవరి 22 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గంలో ఫుడ్ బ్యాంక్ అమ్మ నాన్న ఫౌండేషన్ ఏర్పాటుచేసి నిర్మల్ నిజాంబాద్ జిల్లల వ్యాప్తంగా అభాగ్యులకు మానసిక రోగులకు...నిరంతరం అన్నదానం చేయాలని వారి ఆకలి తీర్చి ..ఆకలి చావులు నివారించాలానే సంకల్పంతో ప్రారంభించిన ఫుడ్ బ్యాంక్ భైంసా అన్నదాన కార్యక్రమాలు నేటికీ 4 సం..రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వ్యవస్థాపకులు యం ఆంజనేయులు ఈరోజు నిజామాబాద్ జిల్లాలోని నందిపేట్ మండల కేంద్రములో దాదాపు 110 మంది నిరుపేదలకు అన్నదానం చేయడం జరిగింది. మా ఈ (4) నాలుగు సంవత్సరాలుగా దాదాపు 22000 వేయిల మందికి అన్నదానం చేయడానికి నాకు ప్రోత్సహిస్తూ ,సహాయ సహకారాలు అందజేస్తున్నా మా కుటుంబ సభ్యులకు,నిరంతరం సహాయం అందజేస్తున్న దాతలకు.. ప్రతిఒక్కరికీ పేరు పేరున ప్రత్యేక ధన్యవాదములు తెలియచేస్తున్నాను..మీ యం ఆంజనేయులు వ్యవస్థాపకులు ఫుడ్ బ్యాంక్ భైంసా – మా అమ్మ-నాన్న ఫౌండేషన్ చైర్మన్

# పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులకు జనసేన మద్దతు..

## ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకెట మహేష్,



కిషన్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న బిజెపి ఎమ్మెల్యేలు కార్యకర్తలు



కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న ఉమ్మడి అదిలాబాద్ జిల్లా జనసేన ఉపాధ్యక్షులు సుంకట మహేష్,

నిర్మల్ జిల్లా భైంసా ఫిబ్రవరి 22 అమృత్ తెలంగాణ ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి భైంసా కు విచ్చేసిన సందర్భంగా జి. కిషన్ రెడ్డి కేంద్ర సహాయక మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గారికి జనసేన పార్టీ తరపున మద్దతూ లేఖ పత్రం సమర్పించిన జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకేట మహేష్ బాబు రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. ఈ సందర్భంగా గౌ "శ్రీ పవన్ కళ్యాణ్ ఏపీ ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ పంచాయతీ శాఖ, జనసేన పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి ఆదేశాల మేరకు ఎన్డీఏ ప్రభుత్వ భాగస్వాములుగా బిజెపి అభ్యర్థి అంజి రెడ్డి ఎమ్మెల్సీ పోటీలో గెలుపు కోసం జనసేన పార్టీ తరపున మా పూర్తి మద్దతూ తెలియచేస్తున్నాము. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో పట్టభద్రుల ప్రతి సమస్య పరిష్కారం లో ముందుండి మా వంతు కృషి చేసామని, ఇక ముందు కూడా వారికి ఎలాంటి సమస్య లేకుండా పరిష్కారం దిశగా ఆలోచన చేసే వ్యక్తి భవిష్యత్తులో మేధావి వర్గం శాసన మండలిలో తమ గొంతును వినిపించే విదంగా అంజి రెడ్డి గెలుపు ఖాయం చేసి తీరుతామని మీకు తెలియచేస్తున్నాము.

# ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించే అధికారులంతా తమ విధుల పట్ల తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలనాధికారి అభిలాష అభినవ్



హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల విధులు నిర్వహించబోవు అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్లు అధికారులకు ఎన్నికల ముందు, ఎన్నికల సమయంలో, ఎన్నికల తర్వాత నిర్వహించవలసిన విధులపై అధికారులకు శిక్షణ ఇచ్చారు. పోలింగ్ ప్రక్రియకు వినియోగించే బ్యాలెట్ బాక్సులు, అన్ని రకాల ఫారములతో నమూనా ఓటింగ్ ప్రక్రియను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జిల్లాలోని 46 పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ర్యాంప్, వీల్ చైర్లు, మరుగుదొడ్లు, విద్యుత్, తదితర వసతులు ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహించాలన్నారు. ఎన్నికల రోజు ముందు, ఉదయమే ఎన్నికల విధులు నిర్వహించు అధికారులు పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియానికి చేరుకొని తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రిని తీసుకొని, తమకు ఇచ్చిన సామాగ్రిని ఒకటికి రెండుసార్లు సరి చేసుకోవాలి అన్నారు. తమకు అందజేసిన ఎన్నికల పేపర్ సామాగ్రిలో ముద్రణ లోపం ఉన్నా, చిరిగిపోయిట్లు ఉన్న వాటిని తిరిగి వెనక్కి ఇచ్చి, వేరే సామాగ్రిని తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాల పోస్టర్లు, ఓటర్లకు అవగాహన కల్పించేలా పోస్టర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సంఘం గుర్తించిన 14 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒకదానిని ఓటరు ఓటు వేయడానికి తమ వెంట తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ గుర్తింపు కార్డులలోని చివరి 4 అంకెలను సంబంధిత ఫారాలలో అధికారులు నమోదు చేయాలన్నారు. మొదటగా ఓటరు పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించగానే ఓటరు వివరాలను సరిపోల్చి, ఎడమచేతి చూపుడు వేలుకు సిరాను పూయాలన్నారు. దివ్యాంగ ఓటర్లకు సంబంధించి, 18 సంవత్సరాల నిండిన వారిని సహాయకులుగా ఓటు వేయడానికి అనుమతించాలన్నారు. వీరికి సాధారణానికి భిన్నంగా కుడి చేతి చూపుడు వేలుకి సిరాను రాయలన్నారు. వీరి నుంచి సంబంధిత ధృవీకరణను తీసుకోవాలన్నారు. ఎన్నికలు ప్రారంభం కాగానే ప్రతి రెండు గంటలకు ఒకసారి నమోదైన ఓటింగ్ వివరాలను పైఅధికారులకు అందజేయాలన్నారు. ఓటింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే సామాగ్రిని జాగ్రత్తగా నిర్దేశిత ప్రదేశాలకు చేర్చాలన్నారు. అధికారులు తమ ఎన్నికల విధులను సక్రమంగా నిర్వహించి, ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. అనంతరం అధికారుల సందేహాలను మాస్టర్ ట్రైనర్ లు నివృత్తి చేశారు. ఈ శిక్షణ సమావేశంలో మాస్టర్ ట్రెయినర్లు రవి, లింబాద్రి లు, ఎన్నికల విధుల్లో పాల్గొనబోవు అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల చదువుపై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 22 అమృత్ తెలంగాణ నర్సాపూర్ ది మండల కేంద్రంలో శనివారం ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయులు అక్రమ్ ఫాతిమా మాట్లాడుతూ పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉర్దూ ప్రైమరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు సూచించారు. ఉర్దూ స్కూల్లో తల్లిదండ్రుల సమావేశానికి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రుల గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మజీద్, నజియా, తదితరులు పాల్గొన్నారు.




పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయురాలు

# వాలి బాల్ ఆడిన గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## యువకులు ఏ సమయంలోనైనా అన్నా అని పిలిస్తే అండగా నిలబడతా




సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్




రిబ్బన్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ: బోథ్ మండలంలోని పట్నపూర్ గ్రామంలో యువకులు చైతన్య యూత్ నిర్వహించిన వాలి బాల్ క్రీడాపోటీల ప్రారంభోత్సవానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. యువకులతో కలిసి కాసేపు వాలీబాల్ ఆడి యువకులను ఆకట్టుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాధవ్ చైతన్య యూత్ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి పట్నాపూర్ గ్రామంలో వాలీబాల్ పోటీలు నిర్వహించడం గొప్ప విషయమని అన్నారు. ఆటపోటీల వరకే గెలుపోటములు ఉండాలని అనంతరం అందరూ కలిసికట్టుగా ఉండాలని యువకులకు ఎలాంటి సహాయ సాకారాలు అందజేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, వైస్ ఎంపిపి స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుగుణ శంకర్ పాటు ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొచ్చర గ్రామంలో పర్యటించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## అనిల్ సార్ 4 వేల పెన్షన్ ఇయ్యరా.. అనిల్ అన్నతో అవ్వ ముచ్చట






గ్రామంలో పలువురు తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ: బోథ్ మండలంలోని పొచ్చర గ్రామంలో ఈరోజు గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు, గ్రామస్తులు, పాఠశాల విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు . రోజువారీ కూరగాయలు అమ్మే వారితో ముచ్చటిస్తూ కాసేపు వారితో సరదాగా గడిపారు. పాటలు బాగున్నాయి అంటూ వారితో ముచ్చటించారు.


## దివ్యంగులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలకై దరఖాస్తులస్వీకరణ .

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పరిధిలో దివ్యాంగులకు కంప్యూటర్ కోర్సుల లో 45 రోజుల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం కలోంచనున్నమని క్యాడర్ సంస్థ డైరెక్టర్ హరిబాబు తెలిపారు దూరప్రాంతాల వారికి ఉచితంగా హాస్టల్ వసతి కూడా కల్పిస్తామన్నారు ఈ శిక్షణకు 10 వ తరగతి ఉత్తీర్ణులైన వారి నుండి డిగ్రీ వరకు చదివిన వారు అర్హులు వీరు 18 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలు కలిగి ఉండాలి ,మరియు సదరం ధృవీకరణ పత్రం కలిగి ఉండాలి శిక్షణ కాలం లో MS Office,Data Entry, Advance Excile,power BI, Tally,Retail కర్సులతో పాటుSpoken English నేర్పబడును ఆసక్తి గల వారు 8885512035, 6303605360 మరియు ఈ సి ఐ ఎల్, Hyderabad లోని గల మా శిక్షణ కేంద్రంలో సంప్రదించగలరు.

# సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న గౌరవ బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

## కేసీఆర్ గారి వల్లే రాష్ట్రంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు అధికారికంగా జరుపుకుంటున్నాం

## తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారే తాండాలను గ్రామ పంచాయతీలుగా చేశారు





అమృత్ తెలంగాణ: సోనాల మండల కేంద్రంలో ఈరోజు నిర్వహించిన 286వ శ్రీ సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హాజరయ్యారు. ముందుగా బంజారా సాంప్రదాయ ప్రకారం ప్రత్యేక పూజలు చేసి భోగ్ సమర్పించారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాలకు విచ్చేసిన ఎమ్మెల్యే అనిల్ జాధవ్ బంజారా సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రంగా సోనాల ఏర్పడిన తర్వాత మొదటిసారి సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరగడం దానికి హాజరు కావడం ఆనందంగా ఉ ఒదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో రాష్ట్రంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపిపి స్వామి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సదానంద్, ఉప సర్పంచ్ శంకర్, ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పు చేసిన వారికి కఠిన శిక్షలు తప్పవు


**మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో ముగ్గురు నిందితులు పై కేసు నమోదు, అరెస్టు.**

**సోషల్ మీడియా నందు వదంతులను, పుకార్లను వ్యాప్తి చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు.**

**సకాలంలో స్పందించిన జిల్లా ఇన్చార్జి ఎస్పి మరియు జిల్లా పోలీసు యంత్రాంగం.**

**శాంతి భద్రతల విఘాతం కల్పించే వారిపై ప్రత్యేక నిఘా ...జిల్లా ఇన్చార్జి ఎస్పి జానకి షర్మిల ఐపీఎస్.**





అమృత్ తెలంగాణ: ఆదిలాబాద్ జిల్లా లో మైనర్ బాలికపై అత్యాచార ఘటనలో జిల్లా ఇన్చార్జి ఎస్పి గారి నేతృత్వంలో తగిన సూచనలతో జిల్లా పోలీసు యంత్రాంగం సత్వరమే స్పందించి శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కల్పించకుండా నిందితులను సకాలంలో అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరు పరిచి జిల్లా జైలుకు పంపడం జరిగింది. ఘటన వివరాలు తెలుసుకున్న జిల్లా ఇన్చార్జి ఎస్పి ఉటాటిన నిన్న రాత్రి RIMS ఆసుపత్రికి చేరుకుని సంబధిత అధికారులకు సూచనలు చేయటం జరిగింది. ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి ఎస్పీ జానకి షర్మిల గత రాత్రి ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న బాధితురాలని సంఘటన స్థలాన్ని స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి ఎస్పీ మాట్లాడుతూ ప్రజలందరూ సంయమనం పాటించాలని సోషల్ మీడియా నందు ప్రజలను రెచ్చగొట్టేలా వ్యవహరించే వదంతులను పుకార్లను నమ్మవద్దని అదేవిధంగా వాటిని సృష్టించి వ్యాప్తి చేసేవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు. చట్టం దృష్టిలో ప్రతి ఒక్కరు సమానమేనని తెలియజేస్తూ తప్పుచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు.

అదేవిధంగా నిందితులైన

A1) ఇంగోలే అనిల్,

A2) ఇంగోలే గంగాధర్,


A3) దుప్పాత్రే సుష్మ, లను సెక్షన్ 127(2),70(2),109(i) 351 (3) r/w 49 BNS 2023, sec 5(g) r/w 6 of పోక్సో యాక్ట్ 2012 తో క్రైమ్ నెంబర్ 42/2025 తో కేసు నమోదు చేయడం జరిగింది తెలిపారు. ఎలాంటి సందేహం లేకుండా, నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగుతుందని తెలియజేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున ఈ సందర్భంలో ఎవరు గుమికూడి ఉండకుండా, సభలు, సమావేశాలు నిర్వహించకుండా ఉండాలని, ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. పట్టణంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా గస్తీ, పెట్రోలింగ్, పికెట్స్ ఏర్పాటు చేసి పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. గత రాత్రి జిల్లా ఇన్చార్జి ఎస్పీతో పాటుగా ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి పోతారం శ్రీనివాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ పోలీస్.. మీ పోలీస్..

## జిల్లా సాయుధ దళ సిబ్బంది వార్షిక మొబైలైజేషన్ ట్రైనింగ్ ముగింపు పరేడ్ లో పాల్గొనీ గౌరవ వందనాన్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్








గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ : జిల్లాలో పని చేస్తున్న సాయుధ దళ పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి గత నెల రోజులుగా నడుస్తున్న వార్షిక మొబైలైజేషన్ పూర్తి అయిన సందర్భంగా ఈరోజు జిల్లాలోని సాయుధ దళ ముఖ్య కార్యాలయ పరేడ్ గ్రౌండ్ లో di-mobilisation పరేడ్ కి ముఖ్య అతిథిగా పాల్గొనీ వారి గౌరవ వందనం స్వీకరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్. ఇందులో భాగంగా సాయుధ దళ సిబ్బందికి గత నెల రోజులుగా యుద్ధ తంత్ర మెలుకువలు, మ్యాప్ రీడింగ్, డ్రిల్, శారీరక శిక్షణ, పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉన్న నూతన ఆయుధ సామాగ్రి , బాంబ్ స్క్వాడ్ ఆయుధాల మీద నిష్ణాతులు చేత జిల్లా ఎస్పీ ఆద్వర్యంలో శిక్షణ ఇవ్వటం జరిగింది. ముఖ్యంగా దీనిలో మూడు రోజులపాటు తాంద్ర ప్రాంతంలో గల పోలీస్ ఫైరింగ్ రేంజ్ లో కఠినమైన శిక్షణ ఇవ్వటం జరిగింది, ఇట్టి శిక్షణ లో జిల్లాలోని అందరూ అదికారులు మరియు సిబ్బంది కి ఫైరింగ్ శిక్షణ ఇచ్చి ఫైరింగ్ ప్రాక్టీస్ చేయించడం జరిగింది. వార్షిక శిక్షణలో భాగంగా జిల్లాలో పని చేస్తున్న,అధికారులకు సిబ్బందికి ఇచ్చే ఫైరింగ్ శిక్షణను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ కూడా అధునాతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవడం తో పాటుగా అన్ని రకాల ఆయుధ పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని, సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని మెరుగుపరిచేందుకు శిక్షణలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ శిక్షణలో నేర్పించిన మెలకువులను శ్రద్ధతో అభ్యసించి సమయానుకూలంగా శాంతిభద్రతలు పరిరక్షణకు ఉపయోగించాలని అన్నారు. శిక్షణ లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులను సిబ్బందిని నగదు బహుమతి ఇవ్వాలని అధికారులకు తెలియజేసారు. సిబ్బంది కొత్తగా ఉద్యోగం వచ్చినప్పుడు ఇచ్చే శిక్షణ లో ఎక్కువగా నేర్చుకోవటం కష్టం అని, ఇలా వార్షిక శిక్షణ లో పాల్గొని సాయుధ దళ సిబ్బంది తమ నైపుణ్యాన్ని పెంచు కోవాలని కోరారు. ఇక్కడ నేర్చుకున్న పాఠాలు మరియు ప్రాక్టికల్ మీకు ఉద్యోగంలో ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ లో నటన టెక్నాలజీ వచ్చిన ఆయుధాల గురుంచి సిబ్బంది ఎక్కువ సంఖ్యలో పాల్గొని నేర్చుకోవటం హర్షించదగ్గ విషయం అన్నారు. జిల్లాలో సాయుధ దళ సిబ్బంది పని తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి రోజూ సిబ్బంది ఉదయం ఒక గంట పాటు శారీరక శిక్షణ లో పాల్గొనాలని తెలియజేసారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం లో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి , ఏ.ఎస్పి అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు నవీన్ కుమార్, సైద రావు, ప్రేమ్ కుమార్, నైలు, గోపీనాథ్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, ఆర్ఐ లు రామ్ నిరంజన్ రావు, శేఖర్, రమేష్ లు , ఆర్.ఎస్ఐ లు వినోద్, రవి నాయుడు, రాజ శేఖర్, సాయి కృష్ణ, ఏం. రవి మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ చర్యలు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ, తదితర అంశాలపై పాత్రికేయులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈనెల 27వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో మొత్తం 46 ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 19 వేల 107 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోబోతున్నట్లు తెలిపారు. ఇందులో 17 వేల 141 మంది పట్టభద్రులు, 1966 మంది ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు 149 పోస్టల్ బ్యాలెట్ లు వచ్చినట్లు తెలిపారు. పట్టణంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఎన్నికల సామాగ్రిని ఈనెల 26వ తేదీన ఎన్నికల అధికారులకు అప్పగిస్తామన్నారు. రేపటి నుంచి 26వ తేదీ వరకు ఓటరు గుర్తింపు స్లిప్పులను పంపిణీ చేస్తామన్నారు. ఓటరు ఓటు వినియోగం పై అవగాహన పెంపొందించడానికి ఆర్డిఓ కార్యాలయంలో 24, 25వ తేదీల్లో అవగాహన కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రాలలో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు మాస్టర్ ట్రైనర్లచే రెండుసార్లు శిక్షణ కార్యక్రమం నిర్వహించామని కలెక్టర్ తెలిపారు. అనంతరం పౌరసరఫరాల శాఖ పై కలెక్టర్ మట్లాడుతూ, జిల్లాలో ప్రత్యేకంగా వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై యాప్ ను తయారు చేసినట్లు తెలిపారు. సమయానికి సీఎంఆర్ బియ్యాన్ని అందివ్వని 8 మంది రైస్ మిల్లర్లను గుర్తించి, రెవెన్యూ చట్టం ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. పరిహారం చెల్లించని మిల్లర్ల నుంచి దాదాపు 30 ఎకరాల భూమిని, ఇతర ఆస్తులపై రెవెన్యూ రికవరీ చట్టం ప్రయోగించి బ్లాక్ చేసినట్లు తెలిపారు. జిల్లాలో బియ్యం అక్రమ రవాణా జరగకుండా అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ఠ భద్రతా చర్యలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అమలుపరుస్తున్న బాలశక్తి కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 20వేల మంది విద్యార్థులకు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య కార్డులను రూపొందించినట్లు తెలిపారు. నిర్మల్ ఉత్సవాల విజయవంతంలో కీలక పాత్ర పోషించిన పౌర సంబంధాల అధికారిని, ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, పౌర సంబంధాల అధికారి విష్ణువర్ధన్, డిఎస్ఓ కిరణ్ కుమార్, డిఎం వేణుగోపాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఈడిఎం నదీం, పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మురళీధర్ రెడ్డి,



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న అల్లోల మురళీధర్ రెడ్డి,

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి ఫిబ్రవరి 22 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలం మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, సోదరి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న అల్లోల మురళీధర్ రెడ్డి శనివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని ప్రార్థించారు. వీరి వెంట నాయకులు , రాజా మాజీ జెడ్పిటిసి రామయ్య, మాజీ ఉపసర్పంచ్ కోడి సుధాకర్. నాయకులు బర్కుంట గంగారం ఉన్నారు.

# పట్టుదలతో చదివి ఉద్యోగాలు సాధించాం..



జన్నారం : అమృత్ తెలంగాణ: ఎన్నో కష్టాలను ఎదుర్కొని పట్టుదలతో చదువుకొని ఉద్యోగాలు సాధించామని శిక్షణ ఎస్సైలు అన్నారు. 2023 బ్యాచ్కు చెందిన బాసర, కాళేశ్వరం జోన్ల పరిధిలో గల 55 మంది శిక్షణ ఎస్సైలు 80 రో జుల శిక్షణలో భాగంగా గుడిపేట 13 బెటాలియన్ కమాండెంట్ వెంక టరాములు ఆధ్వర్యంలో 55 మంది శిక్షణ ఎస్సైలు ఒక్క రోజు పాటు జన్నారం పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఇందులో 18 మంది మహిళలు, 37 మంది పురు షులు ఉన్నారు. శిక్షణ ఎస్సైలకు స్థానిక ఎస్సై గుండేటి రాజవర్ధన్ ఎస్సై విధి విధా నాలతో పాటు రకరకాల సమస్యల పరిష్కారాల కోసం స్టేషన్లకు వచ్చిన వారితో ఎలా ఉండాలి అనే అంశాలను వివరించారు. పోలీసు ఉద్యోగం అంటేనే కత్తి మీద సాములాంటిదని,

అలాంటి ఉద్యోగాన్ని ఎంచుకొని అన్ని పరీక్షల్లో చాకచక్యంగా నెగ్గి ఉద్యోగం సా ధించి శిక్షణ పొంది మరో పది రోజుల్లో తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్లలో బాధ్యతలు స్వీకరించనున్నారు. పోలీసులంటే ప్రజలతో మమేకమై పనిచేయాలన్నారు ఎస్ఐ రాజ వర్ధన్ సూచించారు.

# అర్ధరాత్రి పేదలపై దాడీ, ఇండ్లు కూల్చివేత..




జన్నారం :అమృత్ తెలంగాణ: జన్నారం మండలంలో గత 4 రోజుల క్రితం ఫారెస్ట్ శాఖ అధికారులు గడ్డం గూడెంలో పేదలకు చెందిన సుమారు 20 ఇండ్లకు పైగా దౌర్జన్యంగా కూల్చి వెయ్యడం, పెదలను రోడ్డు పాలు చేయడాన్ని సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కమిటీ, జన్నారం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకే రవి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో, పార్టీ నాయకులు దాసర్ల రాజన్న అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని దేవుని గూడా గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డం గుడాలో, పేదలు కూలీ, నాలీ చేసుకుంటు 25,30 సం.రాలుగ ఇండ్లు కట్టుకొని నివాస్తున్నారు. ఇలాంటి వారిపై కనికరం లేని ఫారెస్ట్ శాఖ అధికారులు జేసిబిలు, ట్రాక్టర్లతో వచ్చి ఇండ్లను కూల్చి వేసి పేదలను తీవ్రపదజలంతో తిట్టడం, కొట్టడం అవమాన పర్చడాన్ని చూస్తుంటే పేదలందరికి ఇండ్లు కట్టెంచే బాధ్యత మాదే అన్న బీజేపీ మోడీ ప్రభుత్వం, మరో ప్రక్క ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. పేదలపై ఇంత జూలుం చెయ్యడం సిగ్గు చేటు అన్నారు . అవమానం బరించలేని వ్యక్తి ఆత్మ హత్యకు ప్రయత్నించాడని చూస్తుంటే ఫారెస్ట్ శాఖ అధికారులు ఎంత దుర్మార్గంగా వ్యవరిస్తున్నరో అర్దం అవుతుందన్నారు. ఇండ్లు కూల్చి వేసిన ప్రాంతంలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు. ఫారెస్ట్ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. లేకుంటే బాధితుల తరుపున సీపీఐ(ఎం) అధ్వర్యంలో పోరాటం చెయ్యడం జరుగుతుందని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి, కనికరం అశోక్, దుంపల రంజిత్ కుమార్, మంచిర్యాల జిల్లా కమిటీ సభ్యులు, మండల నాయకులు కొండ గొర్ల లింగన్న, దాసండ్ల రాజన్న, అంబటి లక్ష్మన్, ఆత్రం రాజు, రాజవ్వ, మౌనిక, టేకం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ-శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేయాలి

పాడేరు: అమృత్ తెలంగాణ:.అసంఘటిత కార్మికులను ఇ శ్రమ పోర్టల్‌లో నమోదు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్ సూచించారు. అసంఘిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇ శ్రమ పోర్టల్ అందుబాటులోకి తీసుకుని వచ్చిందన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్మికశాఖ, ఐసిడిఎస్ జిల్లా విద్యాశాఖ, జిల్లా పరిశ్రమ శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, డి.ఆర్.డి.ఏ, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిద శాఖలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులను ఇ శ్రమలో నమోదు చేసి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రయోజనాలను అందించాలన్నారు. ప్రమాద వశాత్తు మరణించిన కార్మికులకు రూ. 2 లక్షలు, పూర్తి అంగవైకల్యం కలిగిన వారికి రూ. 2 లక్షలు, పాక్షికక అంగ వైకల్యం పొందిన వారికి రూ.1లక్ష బీమా సౌకర్యం పొందవచ్చని అన్నారు. వ్యవసాయ కార్మికులు, ఆశా వర్కర్లు, వలస కార్మికులు, ఇళ్లు, దుకాణాలలో పనిచేసే కార్మికులు, కొరియర్ బార్సు, తోపుడు బండి వర్తకులు, మత్స్య కార్మికులు, పాల వ్యాపారులు, చేతవృత్తుల పరివారు. భవన నిర్మాణ కార్మికులు, ఉపాధి హామీ కూలీలు, జీపులు ఆటో డ్రైవర్లు, ఇపిఎఫ్, ఇఎస్ఐ లేని కార్మికులను ఇ శ్రమలో నమోదు చేయాలని చెప్పారు. మీ సేవా కేంద్రాలు, దగ్గరలో ఉన్న గ్రామ సచివాలయం నమోదు చేసుకోవచ్చని చెప్పారు. జిల్లా అధికారులు ఆయా శాఖలలో విధులు నిర్వహిస్తున్న అసంఘటిత కార్మికులను



ఇ శ్రమ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు. మార్చి 31వ తేదీలోగా ఇ శ్రమ నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్మిక శాఖ అధికారి టి. సుజాత, జిల్లా విద్యాశాఖాధికారి పి.బ్రహ్మాజీరావు, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్.నంద్, ఐసిడి ఎస్ పిడి ఎన్.సూర్యలక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ కె.జవహార్ కుమార్, పంచాయతీ రాజ్ ఇఇ టి.కొండయ్య పడాల్, సహాయ కార్మిక అధికారి సూర్యనారాయణ పాల్గొన్నారు.

# బయ్యవరం గ్రామంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం.





క్రోసూరు అమృత్ తెలంగాణ: బయ్యవరం గ్రామంలో రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు కార్యక్రమం పై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, క్రోసూరు పాల్గొని మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను పారదర్శకంగా మరియు సులభతరంగా చేయడం కోసం వెబ్ ల్యాండ్ లో పొలం కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతుకు "విశిష్ట గుర్తింపు సంఖ్య" ను ఇస్తున్నట్లు తెలియజేశారు. ఈ సంఖ్య కలిగిన రైతులకు మాత్రమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు అనగా.పీ.ఎం. కిసాన్, పంటరుణాలపై వడ్డీ రాయితీ, క్రాప్ ఇన్సూరెన్స్, ఇన్ పుట్ సబ్సిడీ, అన్నదాత సుఖీభవ, రాయితీపై యంత్ర పరికరాలు మరియు సూక్ష్మ నీటి సేద్య పరికరాలు మొదలగు పథకాల లబ్ది చేకూరుతుందని తెలియజేశారు. కావున, రైతులందరూ వారి యొక్క గ్రామాలలోని రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందవలసిందిగా తెలియజేశారు. ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందుటకు రైతు ఈ క్రింద తెలిపిన పత్రాలతో రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించవలసి ఉంటుంది.

1.పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ కాపీ (లేదా) 1బి కాపీ.

2.ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ.

3.ఆధార్ నంబర్ కు లింకు అయిన ఫోను.

విశిష్ట గుర్తింపు సంఖ్య మంజూరు కొరకు రైతు యొక్క ఆధార్ నంబర్ నకు లింకు అయిన ఫోన్ నకు 3సార్లు ఓటిపి వస్తుంది. కనుక, రైతులు వారి యొక్క ఆధార్ నెంబర్ కు లింకు అయిన ఫోన్ ను తప్పకుండా రైతు సేవా కేంద్ర కేంద్రానికి వెళ్లేటప్పుడు తప్పకుండా వారి వెంట తీసుకొని వెళ్ళవలెను. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య పొందుటకు ప్రభుత్వం ఈనెల చివరి దాకా గడువు గా నిర్ణయించింది. కనుక, రైతులు వీలైనంత త్వరగా రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి ప్రత్యేక గుర్తింపు సంఖ్యను పొందే విషయంలో వ్యవసాయ శాఖకు సహకరించవలసిందిగా కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది బి. హరికృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

# అరణియార్ అభివృద్ధి పనులు వేగవంతం చేయండి

పిచ్చాటూరు (తిరుపతి జిల్లా)అమృత్ తెలంగాణ: పిచ్చాటూరు అరణియార్ ప్రాజెక్టు పై జరుగుతున్న పర్యాటక అభివృద్ధి, ఆధునికీకరణ పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ ఎస్ఈ వేంకటేశ్వర్ రాజు స్థానిక అధికారులకు సూచించారు. అరణియార్ ఆధునికీకరణకు రూ.35 కోట్లు నిధులతో పనులు ప్రారంభమై ఏడు సంవత్సరాలు గడుస్తున్నా పనులు పూర్తి చేయకపోవడం, దీనితో పాటు తుడా నిధులు రూ.1.85 కోట్లతో జరుగుతున్న టూరిజం పనులు సైతం వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ నేపథ్యంలో పిచ్చాటూరు నీటి పారుదల శాఖ సూపరిండెంట్ ఇంజనీర్ వేంకటేశ్వర్ రాజు గురువారం అరణియార్ ప్రాజెక్టును సందర్శించి రూ.35 కోట్ల జైకా నిధులతో చేపడుతున్న ఆధునికీకరణ పనులు జాప్యంపై ఆరా తీశారు. అక్కడ నుండి పర్యాటక అభివృద్ధి పనులను ఎస్ఈ పరిశీలించి అక్కడే ఉన్న ఇరిగేషన్ ఈఈ మదన గోపాల్, డీఈ రామచంద్ర మూర్తి, ఏఈలు లోకేశ్వర్ రెడ్డి, మురళీ మోహన్ ల ద్వారా వివరాలు సేకరించారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలంటే తీసుకోవలసిన చర్యలపై వారితో సమాలోచన



చేశారు. పూర్తి నివేదికను జిల్లా కలెక్టర్ కు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఆయన వెల్లడించారు.

# ముక్కులు మూసుకోవలసిందే

ఎన్టీఆర్ :అమృత్ తెలంగాణ: ప్రజలు దుర్గంధపు వాసన భరించలేక ముక్కులు మూసుకుంటున్నారు. చెత్త చెదారం ఎక్కడపడితే అక్కడ వేస్తున్నారు. సచివాలయం కార్యాలయంలోనే పిచ్చి కంప పెరిగిపోయింది. డ్రెయినేజీలు అధ్వాన్నంగా వున్నాయి. పూడిక తీయక మురుగు కంపు కొడుతుంది. నెల రోజుల పాటు డ్రైనేజీలలో పూడిక తీయించచటంలో పారిశుధ్య సిబ్బంది ముందుకు రావడం లేదని తెలిసింది. పంచాయతీ కార్యదర్శి అందుబాటులో వుండటం లేదు. చందాపురం గ్రామానికి పంచాయతీ కార్యదర్శి ఎవ్వరూ ఎక్కడ వుంటున్నారు. ఎప్పుడూ వస్తున్నారో అర్థం కాక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్ చార్జ్ లే పంచాయతీ కార్యదర్శి గా అప్పుడప్పుడు వచ్చి వెళ్లుచున్నారు. గ్రామంలో రెండు వేలకు జనాభా వున్నారు. వీధి లైట్లు అంతంత మాత్రంగానే వెలుగుతున్నాయి. సిసి రోడ్డు నిర్మాణం లలో నాణ్యత లోపాలు దర్శమిస్తున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వేసిన సిసి రోడ్డు పగల్లు వస్తున్నాయి. గ్రామ మంచి బోర్లు పని చేయటం లేదు. రక్షిత మంచి నీరు ఎప్పుడో ఒకసారి వస్తుండటంతో ప్రజలు దాహార్తితో అలమటిస్తున్నారు.



చందాపురం గ్రామ పంచాయతీ సర్పంచి ఎక్కడ

చందాపురం గ్రామ పంచాయతీ సర్పంచి గెలిచిన తర్వాత అరుదుగా కనిపించారు. సర్పంచి భర్త ఉద్యోగం హైదరాబాద్ లో వుండటంతో సర్పంచి కూడా అక్కడే వుంటున్నట్టు సమాచారం.పండుగసమయంలోఅప్పుడప్పుడు వచ్చి వెల్లుతున్నట్టు సమాచారము. గ్రామంలో అభివృద్ధి లో మూడు అడుగులు వెనక్కి వెళ్లినట్లు కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి చందాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని, ప్రజలు కోరుతున్నారు.

# చికెన్‌పై అపోహలను తొలగించాలి : కలెక్టర్

గుంటూరు :అమృత్ తెలంగాణ: ఇతర జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ నేపథ్యంలో చికెన్ వినియోగంపై ప్రజల్లోని ఆందోళనలు, అపోహలు తొలగించేలా పశుసంవర్ధకశాఖ, పౌల్ట్రీ ఫార్మర్స్ సమన్వయంతో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. ఈ అంశంపై కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పశు సంవర్ధక శాఖాధికార్లు, ఏపీ పౌల్ట్రీ ఫార్మర్స్ ఫెడరేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. అధికారులు, సభ్యులు కలెక్టర్‌కు పలు అంశాలను వివరించారు. జిల్లాలోని పౌల్ట్రీ ఫామ్స్‌లో బర్డ్‌ఫ్లూకు సంబంధించి ఇప్పటి వరకు కేసులేమీ నమోదు కాలేదని, కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకకుండా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఫౌల్ట్రీ ఫారమ్స్‌లో బయోసేఫ్టీ ప్రోటోకాల్స్ అమలవుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ సోకిన ప్రాంతాల్లో కిలో మీటరు పరిధిలోని పౌల్ట్రీఫారమ్స్‌లోని కోళ్లను పూర్తిగా నాశనం చేయటంతోపాటు, 10 కిలోమీటర్లు పరిధిలోని పౌల్ట్రీఫారమ్స్‌లోని కోళ్ల రవాణాను పూర్తిగా నిలిపి వేశారన్నారు. ప్రస్తుతం బర్డ్‌ఫ్లూ పరిస్థితి అదుపులో ఉన్నా సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారం వల్ల చికెన్, కోడిగ్రుడ్లు వినియోగం గణనీయంగా పడిపోయిందని తెలిపారు. చికెన్, క్రోడిగుడ్లు పూర్తిగా ఉడికించటం వల్ల వైరస్‌లు నాశనం అవుతాయని, వాటిని తినటం వల్ల వైరస్ సోకదని, సురక్షితమని వైద్యులు నిర్ధారించారని తెలిపారు.

## ఒకే ఏడాది ఇన్ని ఎలా సాధ్యం అమ్మడు..!



మెయిన్ లీడ్ హీరోయిన్‌గా చేయాలనే ఆసక్తి ఈమె కనబర్చడం లేదు. వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. సుధీర్ బాబు హీరోగా పదేళ్ల క్రితం వచ్చిన 'భలే మంచి రోజు' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వామికా గబ్బీ తెలుగు ప్రేక్షకులకు పెద్దగా గుర్తుండి ఉండదు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు రెండు దశాబ్దాలు కావస్తుంది. కెరీర్ ఆరంభంలో జూనియర్ ఆర్టిస్టుగా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా సినిమాలు చేసిన వామికా గబ్బీ ప్రస్తుతం బాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా వరుస సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. హీరోయిన్‌గా వామికా గబ్బీ ఇటీవలే బేబీ జాన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలో సెకండ్ హీరోయిన్‌గా నటించినప్పటికీ మంచి గుర్తింపును సొంతం చేసుకుంది. మెయిన్ లీడ్ హీరోయిన్‌గా చేయాలనే ఆసక్తి ఈమె కనబర్చడం లేదు. వచ్చిన ప్రతి అవకాశంను సద్వినియోగం చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. అందుకే ఈ అమ్మడికి వరుస ఆఫర్లు వస్తున్నాయి. గత ఏడాది ఈమె నటించిన సినిమాలు బేబీ జాన్ తప్ప మరేది విడుదల కాలేదు. అందుకే ఈమధ్య కాలంలో వచ్చిన ప్రతి ఆఫర్‌కి ఓకే చెప్పింది. దాంతో ఈమె చేతిలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పది సినిమాలు ఉన్నాయి. మరికొన్ని చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. త్వరలోనే ఈ అమ్మడు నటించిన సినిమాలు బ్యాక్ టు బ్యాక్ రాబోతున్నాయి. %రూశ్రీంశీ =ఝు౧% - 4.5 లక్షల గౌను 82 వేలకే అంటే ఎగబడితే ఇలా! తెలుగులో భలే మంచి రోజు సినిమా తర్వాత ఇప్పటి వరకు నటించలేదు. ప్రస్తుతం అడవి శేష్‌తో కలిసి గూఢచారి 2 సినిమాలో నటిస్తుంది. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తి కానుంది. సమ్మర్ చివరి వరకు లేదా ఆగస్టులో సినిమాను విడుదల చేసే విధంగా ప్లాన్ చేస్తున్నారు. వామికా గబ్బీ తెలుగు సినిమాతో పాటు తమిళ్, పంజాబీ, హిందీ సినిమాల్లోనూ నటిస్తోంది. ఒకే సారి ఇన్ని భాషల్లో నటిస్తున్న హీరోయిన్ ఈమె అంటూ నెటిజన్లు అభినందనలు తెలియజేస్తున్నారు. ప్రస్తుతం చేస్తున్న సినిమాల్లో సగం సక్సెస్ అయినా పదేళ్ల పాటు ఈ అమ్మడి సినీ జర్నీ జెట్ స్పీడ్‌తో సాగుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయం

# ప్రభాస్ ఫౌజీలో హాలీవుడ్ యాక్టర్

రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ఫౌజీ. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే అందరికీ భారీ అంచనాలు ఏర్పడ్డాయి. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. రెండో ప్రపంచ యుద్ధ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. ఇమాన్వీ ఇస్మాయెల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తోంది. ఇదిలా ఉంటే ఈ సినిమా గురించి ప్రస్తుతం నెట్టింట ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ వినిపిస్తోంది. ఫౌజీలో రజాకార్ల నేపథ్యంలో సాగే ఓ భారీ ఎపిసోడ్ ఉంటుందట. ఈ సీక్వెన్స్ సినిమాలోనే హైలైట్ గా నిలవనుందని అంటున్నారు. ఈ విషయం బయటికొచ్చిన దగ్గర నుంచి అందరికీ ఫౌజీపై ఇంట్రెస్ట్ పెరుగుతుంది.



ఫౌజీలో రజాకార్ల ఎపిసోడ్ లో ఎమోషన్స్ కు, యాక్షన్ కు పెద్ద పీట వేయబోతున్నారని దానికి సంబంధించిన సీన్స్ ను మార్చిలో షూట్ చేసేందుకు చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ ఎపిసోడ్ లో ఓ కీలక పాత్ర ఉందట. ఆ కీలక పాత్ర కోసం ఓ హాలీవుడ్ యాక్టర్ ను రంగంలోకి దింపుతున్నాడట డైరెక్టర్ హను. సదరు నటుడు ఆ పాత్ర కోసం దాదాపు ఆరు నెలలుగా మేకోవర్ అవుతున్నాడని తెలుస్తోంది. అయితే ఆ హాలీవుడ్ యాక్టర్ ఎవరనేది చిత్ర బృందం త్వరలోనే అనౌన్స్‌చేయనుందట. మొత్తానికి ఫౌజీ కోసం హను ఏదో గట్టిగానే ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. అంతేకాదు, ఫౌజీలో పవర్‌ఫుల్ ఫ్లాష్ బ్యాక్ ఉందని, మునుపెన్నడూ చూడని యాంగిల్ లో ప్రభాస్ ఈ ఫ్లాష్ బ్యాక్ లో కనిపించనున్నాడని తెలుస్తోంది. ఈ ఫ్లాష్ బ్యాక్ లో మరో హీరోయిన్ కూడా నటించనుందని వార్తలొస్తున్నాయి. మరి అందులో నిజమెంతన్నది తెలియదు. ఏదేమైనా ఫౌజీ సినిమా ఏదొక అప్డేట్ తో నిరంతరం వార్తల్లో నిలుస్తూనే ఉంది.

# నా కెరీర్ లాంటి కేస్ స్టడీ ఇంకొకటి లేదు.

అప్పటి నుంచి తన సినిమాలతో అలరిస్తున్నారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్.. తనకంటూ స్పెషల్ మార్క్ క్రియేట్ చేసుకున్న విషయం తెలిసిందే. ప్రస్థానం మూవీతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన టాలెంటెడ్ హీరో.. స్నేహగీతం చిత్రంతో హీరోగా మారారు. ఆ తర్వాత రొటీన్ లవ్ స్టోరీ సినిమాతో సోలో కథానాయకుడిగా తన కెరీర్ స్టార్ట్ చేశారు. అప్పటి నుంచి తన సినిమాలతో అలరిస్తున్నారు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ పై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. "నేను ఇండస్ట్రీలోకి వచ్చి 15 ఏళ్లు అవుతుంది.. బ్యూటిఫుల్ జర్నీ నేను ఎంబీఏ చదువుకున్నా.. నాకు కేస్ స్టడీస్ అంటే ఇష్టం.. ఒక కంపెనీ ఎలా ఉండేది.. ఎలా పడిపోయింది.. ఎలా లేచింది.. ముందుకు ఎలా వెళ్లగలదు.. ఏం చేయొచ్చు.. అనే అంశాలను నేను చదువుతా.. నా కెరీర్ అంతా యూనిక్" అని సందీప్ కిషన్ చెప్పుకొచ్చారు. "నా కెరీర్ లాంటి కేస్ స్టడీ ఇంకొకటి లేదు.. ఎన్నో మంచి విషయాలు నేర్చుకున్నా.. నేను చాలా మారాను.. ఇప్పుడు ఈరోజు ఒక గ్రేట్ డే.. బాధ్యత గల వ్యక్తిగా మారాను.. కొన్నేళ్ల క్రితం వ్యక్తికి ఇప్పుడికి చాలా డిఫరెన్స్ ఉంది.. 2010 ప్రస్థానం నుంచి 2014 వరకు బాగా సాగింది.. ఆ తర్వాత కాస్త బ్యాడ్ డేస్ వచ్చాయి" అని



తెలిపారు. "కెరీర్ లో ఇంకొంచెం బాగా చేస్తే బాగుంటుందని అనిపిస్తుంటుంది. అది కెరీర్ లో ఆ మాత్రం ఉండాలి.. చాలా మంది పోరాడుతున్నామని చెప్తారు. కానీ నేను అలా కాదు.. 15 ఏళ్ల నేను ఎప్పుడూ టాప్ డైరెక్టర్‌తో పని చేయలేదు, బ్లాక్ బస్టర్ ట్రెండ్ ను అనుసరించలేదు. టాప్ బ్యానర్ తో ఎప్పుడూ అనుబంధం కలిగి లేను " అని చెప్పారు. "అనిల్ గారు రెస్పెక్ట్ ఇచ్చారు.. స్పేస్ కన్నా గౌరవం ఇస్తున్నారు.. అది నాకు ఇష్టం.. అందుకే మళ్లీ ఆయనతో పని చేస్తున్నాను అని చెప్పారు. ఆ తర్వాత సినిమా ప్రమోషన్స్ కోసం మాట్లాడారు సందీప్. సినిమా ఫంక్షన్స్ కు సెలెబ్రెటీలు తీసుకురావడం కష్టమని హోస్ట్ అనగా.. అది ప్రతి రోజు కష్టమని తెలిపారు

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# సీకే దేవత దెబ్బకు నగరంలో కర్ఫ్యూ



లోదుస్తుల కంపెనీ లాభాల్ని స్కైలోకి చేర్చిన దిశా పటానీ, తాజాగా మరోసారి సీకే బ్రాండ్ లోదుస్తుల్లో విజృంభించింది. ప్రఖ్యాత కెల్విన్ క్లెయిన్ బ్రాండ్ అంబాసిడర్ గా దిశా పటానీ యూత్ గుండెల్లో నిదురిస్తున్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా టీనేజీ, కాలేజీ బోయ్స్ నుంచి 60 ఏళ్ల వృద్ధుల వరకూ ఏజ్ తో సంబంధం లేకుండా అందరికీ కంటికి కునుకుపట్టనివ్వని ట్రీటివ్వడమెలానో దిశాకు బాగా తెలుసు. అందుకే సీకే కంపెనీ ఈ భామను ఎప్పటికీ విడిచిపెట్టడం లేదు. 2020 కరోనా క్రైసిస్ కి ముందు నుంచే సీకే బ్రాండ్ కి దిశా పటానీ ప్రచారం చేస్తోంది. నాలుగేళ్లుగా ఈ బ్రాండ్ ని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లిన ఘనత నిరభ్యంతరంగా దిశాకే చెందుతుంది. లోదుస్తుల కంపెనీ లాభాల్ని స్కైలోకి చేర్చిన దిశా పటానీ, తాజాగా మరోసారి సీకే బ్రాండ్ లోదుస్తుల్లో విజృంభించింది. రకరకాల ఇన్నర్ దుస్తుల్లో దిశా పటానీ ఫోజులు ఇప్పుడు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. "మీ రోజువారీ భ్రమణం ఇలా మొదలవ్వాలి! అంటూ దిశా పటానీతో సీకే బ్రాండ్ ప్రచారం చేయిస్తోంది. కాల్విన్ క్లైన్ లోదుస్తులతో దిశా సీజన్‌ను ప్రారంభిస్తుంది. ఐకానిక్ కంఫర్ట్ లుక్ ఇదిగో అంటూ యూత్ ని టీజ్ చేసింది ఇన్‌స్టాలో దిశా పటానీ సీకే లోదుస్తుల్లో ఒంపుసొంపులు ప్రదర్శించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది. ఇవన్నీ అంతర్జాలంలో క్షణాల్లో వైరల్ అయ్యాయి.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com